# జాపిడి

కొల్లకుదురు రాజశేఖర రెడ్డి



"ఒక్క నిమిషం కూర్చోండి పతిగారూ ! ఈ . బంగారు దండకు మెరుగెట్టి మీ పనిచూస్తా' అన్నాడు షరాబు భూతద్దాలాంటి కళ్ళజోడులోంచి తొంగిచూస్తూ.

సీతాపతి తాపత్రయంతో తహతహలాడుతున్నాడు. తొలికాన్పు వార్తకై పడిగాపులుకాసే భర్తలా ఆదుర్దాగా వున్నాడు. ఎవరో తరుముకొస్తున్నట్టు బెదురుచూపులు చూస్తున్నాడు.

జేబులో వస్తువు సీతాపతిని గిరినట్టయింది. ఇదెంత కిమ్మత్తు చేస్తుందో! బరువునుబట్టిచూస్తే వెయ్యిరూపాయల పైమాటే! మెరుపులుచూస్తే ఫారిన్ సరకులావుంది. కలిసివచ్చేకాలానికి నడిచే బిడ్డలు కలుగుతారట! లేచిన వేళావిశేషం అటువంటిది. ఏడుకొండలవాణ్ణి స్మరించుకొంటూ సిగరెట్టు వెలిగించాడు. సుళ్ళు తిరుగుతున్న పొగమాదిరి ఆలోచనలు పైకెగాయి.

భార్యను మూడోసారి పురిటికి పంపి సీతాపతి రైల్వేస్టేషన్ నుండి అడ్డదారిలోపడి వస్తున్నా( గుడ్డివెలుతురులో నేలచూపులుచూస్తూ నడుస్తున్నా( సీతాపతి చూపుల్ని ఎవరోపట్టి టక్కున ఆపిన యింది. దారిపక్క చెట్టుకింద ఏదోవస్తువు : వుంది. నేలపైనక్షత్రం వూడిపడ్డట్టు ధగధగా మె( స్తోంది.

ఆ మెరుపు కిరణాలు సూటిగా కళ్ళలో గుచ్చుకున్నాయి. అదృష్టదేవత వొంటినిండా నగలతో మిలమిల మెరిసిపోతూ ఆహ్వానిస్తున్నట్టనిపించింది. సంతోషంతో చిందులు వేయాలనిపించింది. తన సమస్యలూ, అవసరాలూ తేలిగ్గా కనుపించాయి. దేన్నైనా సవాలు చేయగల ధైర్యం వచ్చేసినట్టయింది.

దాటుగా ఎవరైనా చూస్తున్నారేమోనని కలయచూశాడు. మనుష్య సంచారం లేదు. చీమలపుట్టపై ఏనుగుపాదం మోపినట్టుకాలు పెట్టాడు. కర్చీఫ్‌తో చెమట తుడుచుకున్నాడు. వణుకుతున్న చేతుల్తో సిగరెట్టు ముట్టించబోయాడు. నోట్లో అగ్గిపుల్ల... చేతిలో సిగరెట్టు... చూచి మార్చుకున్నాడు

పట్టె నామాలవాడే తనకై అక్కడ ఏదేసి వుండాలి! వెంటనే వారఫలాలు గుర్తుకొచ్చాయి. అకస్మాత్తుగా... ధన లాభం, విందులు వినోదాలతో కాలక్షేపం. తీర్థయాత్రలకై ప్రయాణం.

సీతాపతి కళ్ళముందు అవసరాల జాబితా కులుకుతూ నిలబడింది. కాబూలీవాడి బాకీ ఖాళీచేస్తున్నాడు. చేబదుళ్ళను తీరుస్తున్నాడు. యన్.జీ.వో. కాలనీలో జాగా కొంటున్నాడు. ఇల్లు కట్టిస్తున్నాడు. కొత్త సైకిలెక్కి ఆఫీస్ కెళుతున్నాడు

తనివితీరా ఒకసారి చూడాలనిపించింది. తీసి చూశాడు. కళ్ళు జిగేలుమన్నాయ్. ఆ వెలుగులో భవిష్యత్తును మలుచుకొంటూ గబగబా అంగలు వేశాడు

ఎవరో సన్నగా ఏడుస్తున్నట్టు వినిపించింది. అటు చూశాడు. చీకట్లు జువ్విచెట్టు భూతంలా భయపెట్టేంది. అక్కడ రెండు ఆకారాలేవో తచ్చాడుతున్నట్టుతోచింది దబదబామని కొట్టినట్టచప్పుడైంది. జుట్టు విరబోసుకు ఒక పిల్ల పరుగెత్తి వచ్చింది.

"రక్షించండి బాబయ్యా ! ముదనష్టపోడు సంపేస్తున్నాడు" అంది ఏడుస్తూ. గాజుల సవ్వడిచేస్తూ. సీతాపతికి గుండె ఆగినట్టయింది. తమాయించుకొని ఆ పిల్లకేసి చూశాడు. నరాలు జివ్వుమని లాగయి. మనిషి నల్లగా వున్న అందం వొద్దిలొలకపోస్తోంది. సిగ్గిగలాడుతోంది అరటిబోదెలానున్నగా వుంది జారిన పైటల్లోంచి యవ్వనం దాగలేక తొంగిచూస్తోంది. క్షణంసేపు సీతాపతి ఆలోచనలు మరో దారి పట్టాయి.

"ఎక్కడికి పోతావే ఏబ్రాసిముండా !" అంటూ నడివయసువాడొకడు తరుముకొంటూ వచ్చాడు. ఆ పిల్ల చెయ్యి పట్టుకొని గుంజాడు

"నన్ను సంపేత్తాడు! రక్షించండి బాబో" అంది కేకలు పెట్టూ విడిపించుకోవాలని ప్రయత్నిస్తూ. సీతాపతి రక్తం ఉడుకెక్కింది. వయసులో వున్న ఆడదానిపై అఘాయిత్యం చూస్తూ ఎలా సహించడం! తన పరిస్థితి గుర్తుకొచ్చి టక్కున ఆగిపోయాడు.

చూడండి బాబయ్యా ! దీని పెళ్ళికని చచ్చిచెడి బంగారం కొంటే అదెక్కడో పోయిందని బుకాయిస్తోంది ... చెప్పవే ఎవరికిచ్చావో" అని వాడు వీపుపై కొట్టడు

సీతాపతికి మంచుకొండలో కూరుకుపోతున్నట్టనిపించింది. వెన్నుపూసల్లోంచి చలి ఎగరేసుకొచ్చింది. గజగజా వొణుకుతూ నిలబడ్డాడు.

"నే నెవరికిస్తా . టేషన్‌కాడనుంచి వత్తుంటే ఎక్కడో పడిపోయింది" అంది ఆపిల్ల ఏడుస్తూ ఎంతచెప్పినా నమ్మవేం అన్నట్టుగా.

సీతాపతి వొళ్ళంతా చిలికినట్లయింది, నోట్లో తడారిపోయింది. గుటకపడలేదు. చెమటలు కక్కాడు.

వాడు ఆవేశంగా ఆపిల్లనుకొట్టుతూ, లాగుతూ గొడవచేశాడు. వాడినుండి తప్పించుకొనివస్తూ "మీరేమైనా చూశారాబాబూ" అంది దీనంగా సీతాపతి కళ్ళలోకిచూస్తూ. సీతాపతి చలించాడు. పరాయి ఆడది చీకట్లో అంతదగ్గరకొచ్చి అడిగితే ...

మగసిరికే సవాలనిపించినట్టయింది.

ఎదురుగా చూస్తూ "అ...బ్బె నే చూళ్ళే...దు" అన్నాడు వంగిగా. ఆ పిల్ల ఒంటరిగావుండి అడిగి వుంటె ఎలావుండేదో క్షణంసేపు ఆలోచిస్తూ.

"వారికేం తెలుసుద్దే...వారిగ్గాని యిద్దావేంటి అడుగుతున్నావ్" అన్నాడువాడు ఎగతాళిగా.

"మాసుండే చెప్పండి. మీరటునుంచే వస్తా వుండారుగా" అంది జాలిగొలుపుతున్న గొంతుతో.

"నిజంగా అది దారిలో పొయ్యుంటే ఊరికి కనపడేవుండేది' అన్నాడువాడు.

సీతాపతి నెత్తిపై ఆకాశం విరిగి పడినట్టయింది. పెదవుల్ని తడుపుకొన్నాడు. గుటకలు మింగాడు. దాహమయింది.

గొంతు పెగల్చుకొని "నా... కే... ం కని పించలే' అన్నాడు.

"అలా అనకండి బాబూ! చూసుంటే చెప్పండి" అంది తన సర్వస్వం దానిపైనే ఆధారపడి వున్నట్లు వెక్కి వెక్కి ఏడుస్తూ.

'మీరు తియడం నేను చూశాను.' అన్నట్లు ధ్వనించింది.

వాడు ఆ పిల్లను పట్టుకొని ఈడ్చుకొంటూ తీసుకెళ్ళబోయాడు, విడిపించుకొని సీతాపతి కాళ్ళను చుట్టుకొని మోకాళ్ళకేసి రొమ్ముల్ని రుద్దుతూ "బా.. బోయ్. చూసుంటే చెప్పండి నన్నీ యాల చంపెత్తాడు!" అంది.

సీతాపతి ఆ పిల్ల తన చేతుల్తో జేబులు తడుము తున్నట్టనిపించింది, దడ పుట్టింది. అకస్మాత్తుగా పైకెగిరిపోతే బాగుండనిపించింది. ఉనికొద్దీ పరు గెత్తాలనుకున్నాడు ఆ పిల్లను వదిలించుకొని గబ గబా అడుగులు వేశాడు.

చీకటిని చీల్చుకొచ్చినట్టుగా మనుషులిద్దరు ఎదురొచ్చారు ఒకడు పొట్టిగా వున్నాడు. ఇంకొకడు గళ్ళచొక్కా వేసుకొన్నాడు. వాళ్ళను పలకరించా లనే ఉద్దేశ్యంతో "ఆంజనేయుల గుడికెటువెళ్ళా లండీ అన్నాడు దారితప్పిన బాటసారిలా ఏదోఒకటి మాట్లాడాలని.

"ఈ వూళ్ళో ఆంజనేయులగుడి ఎక్కడిదండి అన్నాడు పొట్టివాడు సీతాపతిగతుక్కుమని 'అ...దే ఈ దగ్గర్లో ఏదో గుడివుందన్నార్లేండి" అన్నాడు తప్పించుకొంటూ అడుగులు ముందుకేస్తూ!

'చూసుంటేచెప్పండి! అగండి అలాపోతారేం" అన్నాడు మొదటివాడు వెనుకనేవచ్చి - అయిద్దర్నీ చూసి సీతాపతికి ధైర్యంవచ్చింది. మనస్సు కుదట పెట్టుకుంటూ "చూడండి! ఎవళ్ళెవరో నావెంటబడి వేధిస్తున్నారు" అన్నాడు పొట్టివాడితో పసిబిడ్డ తల్లితో పిర్యాదుచేసినట్టు.

"ఎవడ్రామువ్వు! ఏంచేస్తున్నావిక్కడ" అన్నాడు పొట్టివాడు గద్దిస్తూ. నా పేరు గండయ్యండీ! నా కూతురు ఈదార్లో బంగారం పారేసుకొంది ఈయనగారు చూశారేమోనని అడుగుతున్నాం. తప్పా" అన్నాడు వాడు.

"అది.. నీ కూతురా!"

"కాక—నీ కూతురా"

"అడదాన్ని అడంపెట్టుకొని ఎన్నినాటకాలైనా ఆడొచ్చులే" అన్నాడు పొట్టివాడు దెప్పిపొడుస్తూ,

"అటువంటి లుచ్ఛాపని చేసేది మేంకాదండీ" అన్నాడు అలా చేసేదిమీరే అన్నట్టుగా.

"ఏశాన్నవులేవా! అసలు నీకు బంగారం ఎక్క డిది! చూస్తే జేబుదొంగలా వున్నావ్ అన్నాడు గళ్ళచొక్కావాడు.

దొంగిలించి తేలేదులేండి! దీని లగ్గానికని కొన్నాం" అన్నాడు గండయ్య, వాడ్ని ఏమనాలో తోచక "ఎక్కడో పారేసుకొని దోవనపోయే పెద్ద మనుషుల్ని అడుగుతావేంరా బాడ్కావ్" అన్నాడు మూతిమీదుతూ

అభిమానం దెబ్బతిన్నట్టుగా "నోరట్టా పారేసు కొంటారేం...మధ్యలో మీరెందుకు" అన్నాడు గండయ్య

"ఎంట్రాకూశావ్! వుండాకోర్" అంటూ పొట్టి వాడు ముందుకొచ్చి గండయ్య చొక్కా పట్టు కొన్నాడు.

ఆ చీకట్లో ఎవరు ఎవర్ని కొడుతున్నారో సీతా పతికి అర్థంకాలేదు. అతడ్ని భయం అద్దుడి కాగితంలా పీల్చేస్తోంది. చిలికి చిలికి గాలివానైందే లేనిపోని తద్దినం తెచ్చి నెత్తిన పెట్టుకున్నానే! ఆ వస్తువు ఇయ్యాలని పించింది. కానీ అవసరాలన్నీ గగ్గోలు పెట్టాయి. నిరివస్తుంటె అడ్డగించేవాడెవడు!

అక్కడినుండి తప్పుకోవాలని సీతాపతి కది లాడు. "మా అయ్యను అట్ట సంపేత్తావుంటే పోతారేంబాబూ! అడ్డుకొండి" అంది అపిల్ల సీతా పతి చెయ్యిపట్టుకొని.

సీతాపతికి వొళ్ళంతా ఝల్లుంది. ఆ స్పర్శలో షాక్‌తిన్నట్లు విదిలించుకున్నాడు, మనస్సంతా ఏదో ఏదోగా అయింది ఆక్షణంసేపు. దాటుకపోవాలని అడుగువేశాడు, ఇంతలో మరోమనిషి ప్రత్యక్ష మయ్యాడు. బోడిగుండుతో భయంకరంగా వున్నాడు. వస్తాదులా కండలు తేలివున్నాయి. బూర్జువాలు పేదలపై ఉపయోగించే ఆయుధంలా రాటు తేలివున్నాడు.

సీతాపతి అడుగులు టక్కున ఆగిపోయాయి. అడుగేస్తే అమాంతం మీదపడేట్టు కనపించాడు. చెక్కుడు బొమ్మలా సీతాపతి నిలబడ్డాడు.

"ఆ పొట్లాట ఏంటండీ' అంటూ వస్తాదు చీకట్లో వారిమధ్యజొరపడి విడిపించాడు. చూడండి ఎంత అన్యాలమో! నా వస్తువుపోయి నే అడుగుతావుంటే వీళ్ళెవరోవచ్చి ఎలాకొట్టారో చూడండి" అన్నాడు చినిగిన చొక్కాని. వొంటిని జాలిగాచూసిస్తూ,

గండయ్య గొంతులో వచ్చినమార్పు సీతాపతి గమనించాడు.

"కొడ్తావా! చంపేస్తావా! పెద్దమనిషిని అటకా యిస్తావురా షేంజాలూరి వెధవా' అన్నాడు పొట్టి వాడు పైకివస్తూ.

గండయ్య గజగజ వొణుకుతూ వస్తాదువెనక్కి పోయి తన బాధనంతా కళ్ళలో చూపిస్తూ 'మూదేళ్ళ నాకష్టం పోయింది మీరుగావి యిస్తారా. పైగా కొట్తారా! నా కూతురు పెళ్ళి ఆగిపోతే మీరు చేస్తారా!" అన్నాడు ఏడుస్తూ చేత్తో కళ్ళు తుడుచు కొంటూ.

వాడ్నిచూసి సీతాపతికి జాలేసింది. తనెంత అన్యాయానికి ఒడిగట్టనూ! కానీ తన అవసరాలో వాళ్ళకేం ఎట్లాగైనా బ్రతగ్గలరు! పెండ్లి కాకపో యినా ఆ పిల్ల ఏదో విధంగా సంపాదించగలదు! తనెలా సంపాయించగలడూ!

ఆ పిల్ల వెక్కివెక్కి ఏడుస్తోంది ఆ ఏడుపు 'నీ మూలంగా జీవితమంతా కన్నెగానే ఉండిపోతాను' అన్నట్టుగావుంది.

గండయ్యవైపు చూచి "ఎవి ఏమైనా పెద్దమని షిని అటకాయించడం తప్పు" అన్నాడు వస్తాదు.

"నేనేం అడ్డు వళ్ళేదు ... ఇంతెందుకు... ఆయనగారి జేబులు చూపించమనండి తేలిపోద్ది" అన్నాడు గండయ్య హటాత్తుగా బాంబు పేల్చినట్టు

సీతాపతికి కాళ్ళ క్రింద నేల నెర్రెలు బాసి నట్టయింది. జేబులో వస్తువును చిల్లి పొడిచి దార విడిస్తే బాగుండుననిపించింది. నిలువెల్లా వొణికి పోయాడు, జీవనాడులు విర్గిపానికి లొనౌతున్నట్టు తోచింది.

కాసేపు ఆప్రాంతంలో నిశ్శబ్దం భయంకరంగా అలుముకపోయింది.

"వార్కి జేబులు ఎలా చూపించమంటావ్! వస్తువు లేకపోతే వారికెంత అవమానమో నీకు తెల్సా!" అన్నాడు వస్తాదు.


చీకటి చాటులో వుండిఉండి ఆ పిల్లి గుండె లవిసేట్టు ఏడుస్తోంది, ఆ ఏడుపు సీతాపతికి భరించ రానిదిగా తయారైంది. పాముతో కరిపిస్తోన్న ట్లుగా వుంది.

మళ్ళీ నిశ్శబ్దం తాండవించింది, ప్రతి సెకండూ సీతాపతిని కోస్తున్నట్టుగా వుంది, కసిగా ఏడ్పిస్తున్న ట్టుగా తోచింది!

"సరే .. చూపించమంటాం! కానీ... వారి వద్ద లేకపోయిందా నీపని గోవిందా" అన్నాడు. మధ్యకొచ్చి నిలబడుతూ పొట్టివాడు.

సీతాపతికి తన శరీరంలో నెత్తురు ఎదురు తిరిగి


మీకు సంతానం లేదా!



మా సలహా సంప్రదింపులచే. భారతదేశములో పలు ప్రాంతముల సోదరీమణులు సంతానవతు లయి ఎంపిన యోగ్యతాపత్రములు గలవు.

ఉచిత - సలహా - వివరములకు

శ్రీ నాగార్జున మూలికా కుటీరం
రైల్వేస్టేషన్ వద్ద, రామాలయంవీధి
తెనాలి - 2

# భారతీయ సోదరా

అనసింగరాజు వెంకటకృష్ణారావు

భారతీయ సోదరా
సమరరంగ వృకోదరా
కరుణామయ కథరా
ఇది తోటివాడి బాధరా.
యాహ్యాఖాన్ నరపిశాచి
మానవత్వం మాటమరచి
బంగ్లాదేశ్ ప్రజలనణచి
హాలాహల జ్వాలపరచి
చేస్తున్నాడు మనతో యుద్ధం
నీతికి వాడెన్నడు కాదుబద్ధం
అవినీతితో పోరాటానికి మనంసిద్ధం
చేస్తాం వాడి బ్రతుకుదగ్ధం.
ఆలికాని ఆడదాన్ని
అమ్మా అనలేని వాణ్ణి
మన ప్రియతమ ప్రధాన్ని
వుమెన్ అని అన్నవాణ్ణి
వారేయ్ మియా యాహ్యాఖాన్
నీకుదొరికాడొక టిక్కాఖాన్
నీకోసం మా భారతజవాన్
వస్తున్నాడునీకుమంగళంపాడగాన్
ప్రజలు ఎన్నుకొన్న వాణ్ణి
బంగ్లబంధు ముజిబూరుని
విచారణ చేస్తున్నామని
అనృతాల కథపన్ని
జైలుపాలు చేస్తావా
మనిషిని దాచేస్తావా
అవుతుందోయ్ నీకు సేవ
విలువానీకు ఛీ తులువా.
నిను కాల్చేసరంజామా
నీకోసం తెస్తున్నాం
నీ గుండెల పండుజామ
కొరకాలని వస్తున్నాం.
నీ మాటలు నమ్మినమ్మి
ఉన్నపరువు తెగనమ్మి
నిన్ను బలపరుస్తున్నవాళ్ళు
నీతికి వదిలారు నీళ్ళు
కురుపాండవ యుద్ధంలో
కుళ్ళా కుసిద్ధంతో
చచ్చిన దుర్యోధనుడా నీకుగురువు
అవుతుందోయ్ నీ గుండెచెరువు

ప్రవహిస్తున్నట్టయింది. శ్వాస ఆగిపోతున్నట్టని పించింది. సుడిగాలిలో అల్లాడే చెట్టుకొమ్మలా విలవిల మన్నట్టు తోచింది. వికృతిమైనఆకారాలేవో తనను చూసి నవ్వుతూ హింసిస్తున్నట్టయింది.

ఏడుకొండలవాణ్ణి స్మరిస్తూ "రో...రోడ్డుమీద పడి మె ... మెరుస్తుంటే రా..... రాయనుకొని తి . తీశా...ను" అన్నాడు నత్తనత్తిగా మాట్లాడుతూ బంగారం తీసి గండయ్యచేతికిస్తూ.

తిరిగి నిశ్శబ్దం అక్కడ తిష్టవేసుకొంది.

మొహం చాటంత చేసుకొని "చూశారా బాబూ అన్యాయంగా పసిదాన్ని కొట్టా మీ చేత దెబ్బలు తిన్నా. ఎం పెద్దమనుసండీ! పేదోడి పొట్ట కొట్టందే క్షణంసేపు ఊపిరి తీసుకోరా' అన్నాడు ఎత్తిపొడుస్తూ గండయ్య.

సీతాపతి అవమానంతో కుంగిపోయాడు. సిగ్గుతో తలవొంచుకొన్నాడు. అసహ్యంతో వొళ్ళంతా అదో మాదిరైంది. వారు చూసే చూపులు సూదులై గుచ్చుకొన్నాయి. తల నేలకేసి బాదుకోవాలనిపించింది. పట్టుబడ్డ నేరస్తుడిలా వారందరిమధ్య ఆటలో నలిగిపోయిన బంతిలా నిలబడ్డాడు.

"ఇందులో ఏదోమోసంవుంది. ఇది అసలు వీడేనట్రా నాయాలా! పద పోలీస్‌స్టేషనుకు" అన్నాడు గండయ్య రెచ్చిపోయి పట్టుకొని గళ్ళచొక్కా వాడు.

పోలీస్‌స్టేషన్ పేరు వినగానే సీతాపతికి పిరికితనం పీకి పాకంపట్టింది. మలమూత్రాలు అక్కడే జారుతున్నట్టనిపించింది. కటకటాలు - కొర్డు గిర్రున తిరిగాయి

రెప్పపాటులో గండయ్య చేతిలోంచి లాక్కొని సీతాపతి చేతికిస్తూ "ఇదిమీదే! ఏదోకట్టుకథచెప్పి కాజెయ్యాలని చూస్తున్నాడు." అన్నాడుపొట్టివాడు.

గండయ్య బిత్తరపోయాడు, అవాక్కయ్యాడు చేతికిక్కిన అదృష్టం జారి వికృతంగా వెక్కిరించినట్టయింది. నిస్సహాయుడై నిలబడి ఒక్కసారిగా వస్తాదు కాళ్ళపైబడి.

"సత్తె పెమాణంగా నాదేబాబూ! మా పేటను రండి రుజువు చేస్తా" అన్నాడు దీనంగా ఏడుస్తూ ఆ పిల్ల శోకాలుతీస్తూ గుండెలు కొట్టుకుంది.

సీతాపతికి క్రొత్త సంతోషం వేసింది. వీళ్ళలో వీళ్ళకు ఒద్దిక లేకపోబట్టే ధనవంతులు హాయిగా బ్రతకగలుతున్నారేమో! కుక్కలకు స్వజాతివైరం వున్నట్టే దరిద్రులకు అంతేకాబోలు!

గుండెలవిసే అపిల్లఏడ్పు సీతాపతికి వొళ్ళంతా తేళ్ళులు పాకినట్టుగా వుంది కడుపులో పేగుల్ని పీకి పోగులు చేస్తున్నట్టనిపించింది

సీతాపతికి ఆ వస్తువు ఇచ్చెయ్యాలనిపించి గండయ్యచేతులో పెట్టబోయాడు. గళ్ళచొక్కావాడూ ఇద్దరూ వారిస్తూ "మీరేం భయపడకండి! ఇది మీదే! వీడేంచేస్తాడో చూస్తాం" అన్నారు.

సీతాపతి బిక్కచచ్చిపోయాడు. ఆవస్తువు వాడి మొహానపారేసి బెడద వదిలించుకొందామంటే వదిలేట్టులేదే! ఏదో ఊబిలో మెల్లగా దిగిపోతున్నట్టనిపించింది

"ఇంతటిగోరం జరుగుతా వుంటే చూస్తారేమండీ వస్తాదుగారూ! నాయం నిలబెట్టండి" అన్నాడు గండయ్య దిగాలుపడిచూస్తూ.

సీతాపతికి వాడు తనవైపు అసహ్యంగా చూసిన చూపు ముల్లుపెట్టి పొడిచినట్టయింది. "నువ్వేమో నాదంటున్నావ్! అళ్ళేమో ఆయన దంటున్నారు. ఏ తీర్పుచెప్పినా ఎవరికో ఒకరికి అన్యాయం జరక్క తప్పదు పెద్దచిక్కేవచ్చింది' అన్నాడు వస్తాదు సందిగ్ధంగా ఆలోచిస్తూ

"ఆ తీర్పేదో మీరే చెప్పండిభాయ్' అన్నాడు పొట్టివాడు

'దేవుడి మొగం చూసి మరీ చెప్పండి వస్తాదు గారూ అన్నాడు గండయ్య దీనంగా.

వస్తాదు తటపటాయిస్తూ ఏదో ఆలోచించాడు. సస్పెన్స్ బే ఆఫ్ పిగ్స్ రాజకీయ్యి రిగడలా అక్కడ అల్లుకొంది. ఆ పిల్ల తన కన్యాత్వంఅంతా వస్తాదు తీర్పుపై పణం పెట్టినట్టు ఆశగా భయంగా, దిగులుగా చూస్తూ నిలబడి వుంది

"ఈ గొడవంతా దేనికి· ఆ వస్తువేదో వారి దగ్గరే వుంచమనండి. ఆయనకు తోచిందేదో పాతికో ... పరకో పారెయ్యమనండి దరిద్రుడి దగ్గరింత బంగారం వుంటుందంటే నమ్మకం కలగడం లేదుమరి అన్నాడు వస్తాదు వాతావరణాన్ని మారుస్తూ.

అనుకోకుండా తీర్పు తనవైపే మొగ్గటం సీతాపతిలో ఇరిగిపోయిన ఆశ బావిలోపడ్డ వుంగరంలా పైకొచ్చింది. వీడెవడో .. అచ్చం భగవంతుడి ఏజెంటులాగున్నాడు. ఇదంతా పైవాడు... ఆడిమ్తున్న నాటకం కాకపోతే మరేమై వుంటుందీ.

తీర్పు విని గండయ్య ఒక్కసారిగా గొల్లన్నాడు ఘోషపెట్టాడు, కుప్పగా కూలిపోతూ "అమ్మో ఇదెక్కడి గోరం మోసం! మీరంతాకలసి ఇంత అన్నెయం చేస్తారా! ఓయ్ దేవుడో నా వస్తువు నాకిప్పించండి బాబూ మీకాళ్ళ ఎట్టకొంటా" అన్నాడు నేలమీద కూర్చొని నెత్తికొట్టుకొంటూ.

అందరు తనవైపే చూస్తూ వుండడం సీతాపతి తట్టుకోలేకపోయాడు. ఈ రభస వెంటనే తప్పించుకోవాలని కంగారుగా జేబులో చెయ్యి పెట్టాడు. కాబూలీవాడిచ్చిన క్యాష్ కరుగ్గా తగిలింది "వెల స్వల్పంఫలమధికంఅనుకోంటూ" యిదేనాదగ్గరుంది అన్నాడు సీతాపతి శిబిచక్రవర్తిలా వస్తాదుకిస్తూ.

వస్తాదు తాపీగా లెక్కపెట్టి "నీఅదృష్టం బాగుందిరా! అయ్యగారు దయదలచి వందరూపాయలిచ్చారు. సంతోషంతో తీసుకో అన్నాడు వాడికిస్తూ.

సీతాపతి గతుక్కుమన్నాడు. తొందర్లో వంద రూపాయల నోట్లబొత్తి అంతా రానాల్నా! ఏ... వదో... ఇరవైయ్యో రాకూడదూ కర్మ!

మూడేళ్ళ కష్టానికి వందరూపాయలా! మొత్తైత్తి

# వైష్ణవం

(గత సంచిక తరువాయి)

## ఏది నిజం

### ముక్కామల నాగభూషణం

వైష్ణవ మతం. ఎప్పుడు? ఏ విధంగా? ప్రారంభించబడిందో? మార్పులు చేర్పులకు లోనవుతూ శాఖోపశాఖలుగా ఎలా విస్తరించిందో? చూద్దాం..

గౌతమబుద్ధుని కాలానికి పూర్వం (2500 ఏండ్లకు పూర్వం) వివిధ తెగలు, గణాలప్రజలు వారి వారి కుల, గోత్రాలకు చెందిన క్షుద్రదేవతలను, దేవుళ్ళను కొలుస్తూ, జాతరలు చేసేవారు. గణాలకు పెద్దలుగా ఆచార్యులుండేవారు ఆ పెద్దలే గణాచారులు. ఆయా గణాలకు చెందిన ప్రజలు ఏమిచేయాలో? ఎలా చేయాలో? గణాచారులు నిర్ణయించేవారు. పూనకంలో వూగిపోతూ, గణదేవత, తమ్మావహించిందని ప్రజలను నమ్మిస్తూ, తాంత్రిక మాంత్రికాల ద్వారా తమ మాటను చెలామణి చేసుకొనేవారు. మూఢనమ్మకాలలో పడివున్న ప్రజలు గణాచారుల మాటలునమ్మి, వారు చెప్పినదితు. చ తప్పకుండా పాటించేవారు. తెగలకు, తెగలకు మధ్య అనేక కొట్లాటలు జరిగేవి, ఒకరిగొంతులు మరొకరు కోసుకొనేవారు.

అటవికప్రాంతాలలోనూ, పల్లె ప్రాంతాలలోనూ. పరిస్థితులలా వున్నప్పుడు, నాగరిక ప్రజలునివసించే పురములలో పురోహితులమాట పాటింపబడేది. వేదసూత్రాలు సత్యప్రమాణాలుగా భావింపబడేవి. పురోహితులు (పురహితులు) చెప్పినదానిని అమలు పరచడం రాజులపని. అలాంటి పరిస్థితులలో యజ్ఞ, యాగాదిక్రతువు లెక్కువయినాయి. వ్యవసాయం, పశుసంపద క్షీణించింది. యజ్ఞయాగాదులకు అవసరమైన ధాన్యం! నేయి. పశువులు వగైరాలను పురోహితులకు సమర్పించలేని ప్రజలు అనేక బాధలకు గురిచేయబడ్డారు. అందువల్ల ప్రజలలో యజ్ఞ, యాగాది క్రతువులయెడ వ్యతిరేకత పెరుగసాగింది. అనేకమంది క్షత్రియులు, బ్రాహ్మణులమాటను తిరస్కరించి నూతన ధర్మాలను, రూపొందించ సాగారు.

ఆనాడు భారతదేశంలో ఎన్నిరకాల కుల మత విశ్వాసాలుండేవో, బౌద్ధగ్రంథమైన "విద్దేశ"ను బట్టి మనకు తెలుస్తుంది. ఆ గ్రంథం క్రీస్తుపూర్వం నాలుగువందల ఏండ్లనాడు పాలి భాషలో రచించబడింది. దానిలో ఈ విధంగా చెప్పబడ్డది.

"వాసుదేవ, బలదేవ, అగ్ని, సువర్ణ, చంద్ర, సూర్య ఇంద్ర, దేవ, బ్రహ్మ, రుద్ర, కాళి, దిశాది దేవతలను దేవుళ్ళను కొలిచేవారంటా, వాసుదేవ, బలదేవ, రుద్ర మున్నగు పేర్లతో పిలువబడుతున్న తెగలకు చెందినట్టివారు" —

"ఆజీవక, నిగంధ, జటిల, పరివ్రాజక, అవరుద్ధక,పూర్ణభద్ర, మణిభద్ర, నాగ,యక్ష,అసుర గంధర్వ, మహారాజ, కిన్నర, కింపురుషాది తెగల ప్రజలు ఆజీవక, నిగంధ, నాగ, యక్ష, గంధర్వాది దేవతలను, దేవుళ్ళను కొలుస్తున్నారు." —

"కుక్క, కాకి, ఎనుబోతు, ఆవు, గుర్రం, ఏనుగు, సింహం, కోతి మున్నగు జంతువులను కొలిచే తెగలుకూడా వున్నాయి." —

బౌద్ధగ్రంథంలో సూచించబడినవారేకాక, వేప, రావి, మర్రి మొదలైన చెట్లను, గంగ, యమున, సరస్వతిలాంటి నదులను, గోవర్ధనగిరిలాంటి పర్వతాలను పూజించే ప్రజలుకూడా వున్నారు.

ఆ దశలో వైదిక ధర్మానికి వ్యతిరేకంగా, బౌద్ధ, జైన ధర్మాలు ప్రారంభమయ్యాయి. వాటిని ప్రవచించిన గౌతమ బుద్ధుడు, మహావీరుడు కూడ క్షత్రియ వంశాలకు చెందినవారే.

### ఏకాంతిక ధర్మం

పై ధర్మాలతోపాటుగా "ఏకాంతిక ధర్మం" కూడా ప్రారంభమయింది. బౌద్ధ, జైన ధర్మాల వలెగాకుండా "ఏకాంతిక ధర్మం" భగవంతునిపై విశ్వాసాన్ని ప్రకటించింది. కాని, బౌద్ధ, జైన ధర్మాలవలెనే "పశు హింస"ను వ్యతిరేకించింది.

ఏకాగ్రచిత్తంతో వాసుదేవుని ప్రేమిస్తూ, తనను, తన సర్వస్వాన్నీ వాసుదేవునికి అర్పించుకోవడం, ఏకాంతిక ధర్మం. ఏకాంతిక ధర్మాచారుల

---

కొన్నా ఎక్కువ వచ్చేది." అన్నాడు గండయ్య విలవిల లాడిపోతూ విక్షిప్తుడై.

గండయ్యకు ఏం చెయ్యాలో తోచలేదు. అలా కాసేపు వందరూపాయల వైపు, సీతాపతి వైపూ, చూస్తూ నిలబడ్డాడు. దుఃఖం ఏమి మాట్లాడించలేక పోయినట్టుగా మూడుగా చూశాడు. భారంగా నిట్టూర్చాడు. అందర్నీ ఒకసారిచూచి ఉద్దేశిస్తూ "అంతేలెండి మీరు బలవంతులు. ఏం చేసినా చెల్లుద్ది దబాయించేవాడిదె రాజ్యం ఈ రోజుల్లో. పేదోడ్ని నొక్కడానికెగా మాలాంటివాడు కండలు పెంచుకొన్నదీ! అన్నం పడువుకొన్నదీ! పదవే... ముదనష్టపుముండా... నీ కింకేంపెళ్ళి... ఎవడితోనో లేచిపో..! అంటూ తల కొట్టుకొంటూ కదల్లేక... కదిలిపోయాడు నీరసంగా.

ఆ పిల్ల మట్టిపత్తి గాలిలో విసురుతూ "మా సొమ్ము తిన్నోళ్ళు సరవనాశనం బొపోతారు" అంటూ గండయ్య వెంటపడిచింది వెక్కి వెక్కి ఏడుస్తూ.

సీతాపతికి గండయ్య విస్పహాయుడై విలపించిన బాధ దీనంగా ఆపిల్ల చూచిన చూపులు గుండెను పట్టి నొక్కాయి. కాని! తనేంచేయగలదు, ఎవరి అవసరం వారిది. ఆ వస్తువు తనకు రానిపెట్టింది. ఒకవిధంగా అది తనదే!

సీతాపతి మూడో సిగరెట్టు ముట్టిస్తూ షరాబు కేసి చూశాడు. లైట్లకాంతిలో మెరుగుపెట్టిన దండ మెరిసిపోతోంది. సీతాపతి ఆశలూ మనస్సులో మారాం చేస్తున్నాయి. మరోసారి గుడ్డతో దుద్ది పెట్టెలో పెడ్తూ "ఇలా తేండి పతిగారూ! మిమ్మల్ని చాలా సేపు కూర్చోపెట్టాను" అన్నాడు చేయి చాపుతూ.

గిటువాయిపై రుద్ది పరీక్షగా చూచాడు. తలఎత్తి వింతగా చూస్తూ 'మీకిది ఎవరిచ్చారండీ' అన్నాడు అదోమాదిరిగా

సీతాపతి అసహనంతో వేగిపోతున్నాడు. ఆదుర్దాగావున్నాడు. ఏం చెప్పాలో తట్టలేదు. దొరికిందంటే ఏమౌతుందో! ఏదైనా ఎత్తువేసి కాజేస్తాడేమో! ఈ కాలంలో ఎవర్నీ నమ్మలేం.

'అది మా స్నేహితుడిది. ఇబ్బందుల్లో వున్నాట్ట. తాకట్టుపెట్టుకొని మూడొందలు ఇమ్మన్నాడు. ఎంత బరువుందోనని మీ దగ్గరకొచ్చా" అన్నాడు సీతాపతి హరాత్తుగా అబద్ధం చెప్పేటప్పుడు కనపరిచే గిలితో.

"మీ...స్నేహితుడెవరో...'దాదా' కావాల్సినవాడు. రాగిదానికి బంగారంలాంటిపూత పూశాడు. మూడొందలు కావాలటా? మూడురూపాయలైనా చెయ్యదు. మెరిసేదంతా బంగారమైతే ఇకనేం!" అన్నాడు షరాబు వ్యంగ్యంగా.

ఒబ్బితిన్న పక్షిలా "పేదరికం ముసుగులో సమాజంలో ఎంతదోపిడీ ఎం...త...దో...పి...డీ" అన్నాడు సీతాపతి విస్పహలయుడై ఉడుక్కొంటూ

నువ్వుచేసిందిమాత్రం ఎంటి! ని అవసరాల్ని అడ్డుపెట్టుకొన్నావ్ అమాయకుణ్ని చేసి కాజేస్తున్నానని మరిచిపోలేదా! అందరికీ నీలాంటి అవసరాలేవో వుంటాయని ఎందుకనుకోవు! ఎవరిఅవసరం వారిదీ!" అన్నాడు సీతాపతిలోనివాడు.

★


## డబ్బు కావాలా?

రు. 6/- లు పెట్టుబడితో మా (సైమ పద్ధతి) స్కీములో సభ్యులుగా చేరి, మీ బంధు మిత్రులను చేర్పించడం ద్వారా ఇంట్లో కూర్చుని ప్రతి రోజూ మనియార్డర్ల ద్వారా రు. 17,476/-లు లాభం పొందండి

వివరములు ఉచితము

Sree Venkateswara Money Circulation, Govt. Regd. No-210
T. Nagar – MADRAS-17.